క్లుప్తంగా

తిరుమణపల్లెలో తీరిన తాగునీటి సమస్య


కొత్త బోరుకు అమర్చుతున్న మోటారు

చౌడేపల్లి: పుదిపట్ల పంచాయతీ తిరుమణపల్లెలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చొరవతో తాగునీటి సమస్య తీరింది. గ్రామంలో సుమారు 110 కుటుంబాలున్నాయి.. గ్రామానికి తాగునీటిని సరఫరాచేసే బోరులో నీటిమట్టం తగ్గడంతో తాగునీటి కోసం ప్రజలు అవస్థలు పడేవారు. సమస్యను సర్పంచ్ హారతి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు ఆయన స్పందించారు. జేజేఎం నిధులు రూ.3.30 లక్షలు మంజూరు చేయించారు. దీంతో కొత్తబోరు వేశారు. పుష్కలంగా నీరు పుష్కలంగా నీరు పడడంతో ప్రత్యేక పైపులైను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ చెప్పారు.

పీహెచ్‌సీలో ఆశా డే


మాట్లాడుతున్న వైద్యాధికారి విజయ్‌చంద్ర

బైరెడ్డిపల్లె: ప్రాణాంతకమైన వ్యాధుల నుంచి పిల్లలను రక్షించినప్పుడే ఆరోగ్య సిబ్బందిపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని వైద్యాధికారి విజయ్‌చంద్ర అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ, నిరోధక టీకాలు, మిషన్ ఇంద్ర ధనుస్సు కార్యక్రమాలను వంద శాతం పూర్తి చేస్తే ప్రాణాంతక వ్యాధుల నుంచి పిల్లలకు రక్షణ కలుగుతుందన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రమ్మ, సీహెచ్‌ఓ అనూరాధ, డీపీఎం దయానందకృష్ణ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉలవలు పంపిణీ

సదుం: మండలంలోని తిమ్మానాయనపల్లె సచివాలయంలో రాయితీ ధరతో ఉలవల పంపిణీని సర్పంచ్ లోకనాథంరెడ్డి మంగళవారం ప్రారంభించారు. వేరుశనగ సాగుకు అదును దాటడంతో రైతులు ఉలవల సాగుకు మొగ్గు చూపాలని ఆయన కోరారు. 80 శాతం రాయితీతో ఉలవలు ఇస్తున్నట్టు తెలిపారు.

వలంటీర్‌కు తీవ్రగాయాలు


గాయపడిన వలంటీర్

రొంపిచెర్ల: రోడ్డు ప్రమాదంలో వలంటీర్ తీవ్రంగా గాయపడిన సంఘటన మంగళవారం రొంపిచెర్లలో చోటుచేసుకుంది. వివరాలు..స్థానిక బలిజవీధికి చెందిన సచివాలయ వలంటీర్ సునీల్‌బాషా(35) ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా రొంపిచెర్ల పోలీసుస్టేషన్ ఎదుట ఎదురుగా వస్తున్న ఆటో అతడిని ఢీకొంది. ఈ ప్రమాదంలో సునీల్ బాషాకు తీవ్రగాయలయ్యాయి. అతడిని చికిత్స నిమి త్తం రొంపిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. కార్యదర్శి రవి చంద్రబాబు, సర్పంచ్ ఇబ్రహీంఖాన్ వలంటీర్‌ను పరామర్శించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

8న జార్జిరెడ్డి స్మారక బైక్ ర్యాలీ


వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

రొంపిచెర్ల: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘ వ్యవస్థాపకులు కామ్రేడ్ జార్జిరెడ్డి స్మారక బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూషణం, భాస్కర్ పిలుపునిచ్చారు. వారు మంగళవారం రొంపిచెర్లలో వాల్‌పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 8, 9, 10వ తేదీలలో తిరుపతిలో రాష్ట్ర విద్య, వైజ్ఞానిక తరగతులు నిర్వహించనున్నట్టు తెలిపారు. దీనిని పురస్కరించుకుని జార్జిరెడ్డి స్వగ్రామమైన మండలంలోని బొమ్మయ్యగారిపల్లె గ్రామ పంచాయతీ చల్లావారిపల్లె నుంచి ఎస్వీ యూనివర్సిటీ వరకు 8వ తేదీన బైక్ ర్యాలీ నిర్వహిస్తామని, యువత పాల్గొని దీనిని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదిశేషు, జిల్లా నాయకుడు మహేష్, ధనశేఖర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన పూర్తి చేయాలి

సోమల: అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సర్పంచ్ మసూద్ కోరారు. కందూరు పంచాయతీలో నూతనంగా ఏర్పా టు చేస్తున్న జగనన్న కాలనీ లేవుట్ 3, స్థానికంగా ఉన్న షాదీమహల్ కోసం రూ.40 లక్షలతో నిర్మిస్తున్న అదనపు గది మొదలైన వాటిని వైస్ ఎంపీపీ సయ్యద్ బాషా, మండల వైఎస్సార్ సీపీ మాజీ ఇన్‌చార్జ్ అగ్రహారం నాగరాజారెడ్డితో కలిసి సర్పంచ్ పరిశీలించారు.

7న సీపీఐ బస్సుయాత్ర

పుంగనూరు: భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ బస్సు యాత్ర ఈనెల 7న పుంగనూరుకు రానున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి జనార్ధన్ తెలిపారు. మంగళవారం ఆయన పుంగనూరులో బస్సు యాత్ర కరపత్రాలను విడుదల చేశారు.


పలమనేరు : లయన్స్‌సేవా కేంద్రంలో..


బైరెడ్డిపల్లె: ఎంఈఓకు సర్వేపల్లి చిత్రపటాన్ని అందజేస్తున్న ఎంపీపీ.


పుంగనూరు జెడ్పీ హైస్కూలులో..

గురుదేవోనమః


పలమనేరు డిగ్రీ కళాశాలలో..

- సమాజంలో మార్పు గురువుతోనే సాధ్యం
- ఘనంగా గురుపూజోత్సవం
- పలువురు గురువులకు సన్మానం


సదుం: సన్మానం అందుకున్న ఉపాధ్యాయులు

పలమనేరు: సమాజంలో మార్పు గురువుతోనే సాధ్యమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ విజయశేఖరం అన్నారు. స్థానిక వ్రచెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించారు. సర్వేపల్లి రాధాక్రిష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను ప్రస్తుతించారు. అనంతరం ప్రిన్సిపల్ డా.వెంకటేశులును అధ్యాపకులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ, సమాజంలో గురువు సేవలను వెల కట్టలేమన్నారు. అలాగే లయన్స్ సేవా కేంద్రం లోనూ వేడుకలు నిర్వహించారు. ఆటలపోటీల్లో గెలుపొందిన టీచర్లకు బహుమతులను ప్రదానం చేశారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని గా ఎంపికైన సాకేవూరు టీచర్ జయలక్ష్మిని ఎంఈఓలు లీలారాణి, బాలసుందరం, ఉపాధ్యాయులు సన్మానించారు. పట్టణంలోని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి నిర్వాహకులు తులసీనాథం నాయుడు మండలంలోని పలువురు ఉపాధ్యాయులను సన్మానించి మాట్లాడారు. సంస్థ కార్యదర్శి పుష్ప, మాధవరెడ్డి, డాక్టర్ రజని, సీఆర్పీలు పాల్గొన్నారు.

గంగవరం: ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని మండలంలోని లయన్స్ క్లబ్‌లో సీనియర్, విశ్రాంత ఉపాధ్యాయులను సన్మానించారు. క్లబ్ అధ్యక్షుడు రఘు మాట్లాడారు. కార్యదర్శి, సభ్యులు, టీచర్లు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లె: విద్యార్థుల్లో అంతర్గత ప్రతిభా పాటవాలను వెలికితీసి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప అన్నారు.స్థానిక రాయల్‌మహల్‌లో నిర్వహించిన గురుపూజోత్సవంలో దివంగత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన మాట్లాడారు. గురువులు సమాజ దిశా నిర్దేశకులని అభివర్ణించారు. అనంతరం ఉపాధ్యాయులకు నిర్వహించిన ఆటలు, పాటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ఆర్.కేశవులు, ఎంఈఓలు సాయి లీల, సుబ్రమణ్యం, హెచ్‌ఎంలు విశ్వనాథయ్య, గౌహర్‌సుల్తానా, సీఆర్‌పీలు, ఎమ్మార్సీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వి.కోట: పట్టణంలోని మెయిన్ స్కూల్ (ప్రాథమిక పాఠశాల)లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ముఖ్యఅతిథిగా ఎంపీపీ యువరాజు మాట్లాడారు. ఆటలపోటీల్లో గెలుపొందిన ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. ఎంఈఓ చంద్రశేఖర్, ఎంఈఓ2 మురుగేష్, వైస్ ఎంపీపీ తమీమ్‌ఖాన్, సచివాలయ కన్వీనర్ కిషోర్‌రెడ్డి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుంగనూరు నియోజకవర్గం

పుంగనూరు: స్థానిక జెడ్పీ హైస్కూలులో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం రుద్రాణి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. అలాగే రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమిలో డైరెక్టర్ చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. అలాగే, పలు పాఠశాలల్లో ఇవే వేడుకలు నిర్వహించారు.

సోమల: సమాజంలో పిల్లలని దిశానిర్దేశం చేసి ఉన్నత స్థానంలో నిలబెట్టే గొప్ప మార్గదర్శకుడు గురువని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు. స్థానిక కమ్యూనిటీ భవనంలో యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జీసీకే ప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలో ఎంపిక చేసిన 15మంది ఉత్తమ ఉపాధ్యాయులను పెద్దిరెడ్డితోపాటు, ఎంపీపీ ఈశ్వరయ్య ఘనంగా సన్మానించి మాట్లాడారు. ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు,వైస్ ఎంపీపీలు ప్రభాకర, సయ్యద్ బాషా, ఎంపీడీఓ నాగరాజ, యూటీఎఫ్ మండల గౌరవాధ్యక్షుడు లక్ష్మీపతి, అధ్యక్షుడు రమణ, ఎస్టీయూ అధ్యక్షుడు శివరామయ్య, భాస్కర్, సీపీఎస్ అధ్యక్షుడు రమణయ్య, చెన్నకేశవులు, ఎంఈఓలు శివరత్నమ్మ, శ్రీరాములు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సదుం: సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులేనని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఇటీవలే ఉద్యోగ విరమణ పొందిన టీచర్లు మస్తాన్, సుబ్రమణ్యం, నాగరాజు, సురేంద్రను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్లప్ప, ఎంపీడీఓ వరప్రసాద్, సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, ఎంఈఓలు శ్రీరాములు, దామోదర్ పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): పులిచెర్ల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గురు పూజోత్సవంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి పూలమాల వేసి మాట్లాడారు. పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. ఎంఈఓలు సిద్ధరామయ్య, తాతయ్య, స్థానిక సర్పంచ్ రాణెమ్మ, ఎంపీడీఓ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: సమాజంలో ఉపాధ్యాయ వృతి ఎంతో పవిత్రమైనదని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. మంగళవారం రొంపిచెర్ల తెలుగు ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. అనంతరం సీనియర్ ఉపాధ్యాయులను, అలాగే పూర్వ విద్యార్థులు విశ్రాంత ఉపాధ్యాయులు పి.రామచంద్రారెడ్డిని సన్మానించారు. ఎంఈఓలు ఇందిర, శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ విజయశేఖర్, సర్పంచ్ ఇబ్రహీంఖాన్, కరీముల్లా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పలమనేరు : టీచర్లను సన్మానించిన తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి నిర్వాహకులు


గంగవరం : లయన్స్ క్లబ్‌లో..

కుప్పం నియోజకవర్గం


కుప్పం : టీచర్‌ను సన్మానిస్తున్న భరత్

కుప్పం: మండల పరిషత్ కార్యాలయంలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసిన వారిని ఎమ్మెల్సీ భరత్ చేతుల మీదుగా సన్మానించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ, సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. తల్లి, తండ్రి తరువాత అత్యున్నత స్థానం గురువుదేనని, ఆ స్థానంలో ఉన్నవారు పిల్లల భవితకు బాటలు వేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, ఎంపీపీ అశ్విని, పార్టీ మండల కన్వీనర్ మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.

గుడుపల్లెలో..

గుడుపల్లె: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రిన్సిపల్ వెన్నెల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన సేవలను స్మరించారు. అలాగే, ఉపాధ్యాయ సంఘాలు నిర్వహించిన వేడుకల్లో ఎంఈఓ శ్రీదేవి మాట్లాడారు.




వి.కోట : టీచర్లను సన్మానిస్తున్న ఎంపీపీ పుంగనూరు రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమీ పాఠశాలలో.., పులిచెర్ల : మాట్లాడుతున్న ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి

చెట్ల వేలం

శాంతిపురం: స్థానిక పీహెచ్‌సీలో పబ్లిక్ హెల్త్ యూనిట్ భవన నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలంలో చెట్లను రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, సర్పంచ్ ఏవీ జయరాం సమక్షంలో వేలం వేశారు.

పాలాభిషేకం


సీఎం జగన్, మంత్రి పెద్దిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న వృద్ధులు

రొంపిచెర్ల: మండలంలో కొత్తగా 262మందికి మంజూరు చేసిన పింఛన్లను మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ, తమ ప్రభుత్వ పాలనలో మండలంలోని సామాజిక పింఛనర్లకు నెలకు రూ.1.28 కోట్లను పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. ఇదే టీడీపీ పాలనలో అర్హులైనా పింఛన్లు ఇచ్చేవారు కాదని, జన్మభూమి కమిటీ సభ్యులు గతంలో వృద్ధాప్య పెన్షన్లు తొలగించారని, అర్హులైన 14 మందికి పెన్షన్లు ఇవ్వాలని కోర్టులు ఆదేశించినా ఇచ్చిన పాపానపోలేదని గుర్తుచేశారు. జగనన్న పార్టీలకతీతంగా పింఛన్లు ఇస్తున్నారన్నారు. అనంతరం పింఛనుదారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు హరినాథరెడ్డి, ఎంపీడీఓ రాజేంద్ర, వైస్ ఎంపీపీ విజయశేఖర్, సర్పంచులు ఇబ్రహీంఖాన్, నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చెంచురెడ్డి, డాక్టర్ శ్రీనాథ్, కోటా వెంకటరమణ, సురేంద్రనాయుడు, నాగరాజ, హరికృష్ణారెడ్డి, యర్రంరెడ్డి, సూర్య నారాయణరెడ్డి, చిన్న నాగరాజ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

6, 7న కృష్ణాష్టమి వేడుకలు


ఉట్టి కొడుతున్న విద్యార్థులు

పుంగనూరు: పట్టణ సమీపంలోని కృష్ణమరెడ్డిపల్లె వద్ద ఉన్న శ్రీకృష్ణాలయంలో ఈనెల 6, 7వ తేదీలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నామని పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్ విలేకరులకు తెలిపారు. అలాగే అన్నదానం చేస్తామని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

ముందస్తు వేడుకలు

రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమిలో శ్రీకృష్ణాష్టమి ముందస్తు వేడుకలను డైరెక్టర్ చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుని వేషధారణ, గోపికల కోలాటలతో అలరించారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

అంటువ్యాధులపై అప్రమత్తం

సోమల: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ప్రబలే అంటు వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జ్ ఈఓపీఆర్డీ సుధాకర్ కుమార్ కోరారు. మంగళవారం సోమల పంచాయతీ దళితవాడలో స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. దోమల నివారణకు పిచికారీ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజేశ్వరి, సీహెచ్‌ఓ అమరనాథ్, ఏఎన్‌ఎం గీత, పంచాయతీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే సీఎం లక్ష్యం

- ప్రజల ఆర్థిక స్థితిగతులు మార్చేలా సంక్షేమం
- ఎమ్మెల్సీ భరత్


కొత్త పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ భరత్

కుప్పం: రాష్ట్రంలోని పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారని, అలాగే అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇచ్చిన తమ ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతికి పాటుపడుతోందని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. మంగళవారం 3, 25 వార్డుల్లో ఆయన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్‌తో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.బాబునగర్, బైరుగానిపల్లె, లక్ష్మీపురంలో ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఆయా కుటుంబాలు పొందిన సంక్షేమ పథకాల లబ్ధిని బుక్‌లెట్లతో వివరించారు. అర్హులైనప్పటికీ సాంకేతిక కారణాలతో పథకాల అందని వారికి అందివ్వడం, సమస్యల పరిష్కరించడమే తమ కార్యక్రమం ముఖ్యోద్దేశమన్నారు.

ఎమ్మెల్సీ దృష్టికి సమస్యలు

బైరుగానిపల్లెలో ఇరుకు సందులు, వీధుల్లోనే మురుగునీటి ప్రవాహంతో ఇబ్బందులు పడుతున్నామని, సీసీ రోడ్లు లేవని స్థానికులు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు. రోడ్డు వెడల్పు లేకపోవడంతో సీసీ రోడ్డు వేయలేమని, నివాసం ఉంటున్న కుటుంబాలు తమ ఇళ్ల కాంపౌండులను తొలగించి, కొంత స్థలం ఇస్తే సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మిస్తామని అధికారులు చెప్పారు. అలాగే బాబునగర్‌లో ప్రజలు నివేదించిన సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ ఆదేశించారు.

కొత్త పెన్షన్లు పంపిణీ

మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా 256 మందికి మంజూరైన పెన్షన్లను కుప్పం మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్సీ పంపిణీ చేశారు.

గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం కిట్లు


గర్భవతులకు పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ

బాబునగర్‌లో బాలింతలు, గర్భవతులకు పౌష్టికాహారం కిట్లను ఎమ్మెల్సీ పంపిణీ చేశారు. పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులు ఉండాలని కోరారు. గర్భిణులు పండంటి బిడ్డకు జన్మనివ్వాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం


రాజుపేటలో మృతుని కుటుంబానికి నగదు అందజేస్తున్న నాయకులు


గుడుపల్లె : అగరంలో ఆర్థిక సాయం చేస్తున్న ఎంపీపీ వరలక్ష్మి

శాంతిపురం/రామకుప్పం: అనారోగ్యంతో మృతి చెందిన ఇద్దరి కుటుంబాలకు రూ 10 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్సీ భరత్ అందజేశారు. శాంతిపురం మండలం సి.బండపల్లె పంచాయతీలో మునివెంకటమ్మ, రామకుప్పం మండలం రాజుపేటలో చాంద్‌బాషా మృతి చెందారు. ఆ కుటుంబాలకు సర్పంచ్ కుమారరాజా జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు. అలాగే, వైఎస్ఆర్ బీమా పథకం కింద చాంద్ బాషా కుటుంబానికి రూ.లక్ష మంజూరు చేయనున్నట్టు సర్పంచ్ నీలమ్మ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మురుగా, అజయ్‌రెడ్డి, నారాయణస్వామి, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

గుడుపల్లె మండలంలో..

గుడుపల్లె: మండలంలోని అగరంలో దేవరాజు, చిన్నగొల్లపల్లెలో లావణ్యకుమార్, అంగనామాల కొత్తూరులో వెంకటేష్ నాయుడు మృతి చెందారు. మృతుల కుటుంబాలకు ఎమ్మెల్సీ భరత్ రూ.10వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఎంపీపీ వరలక్ష్మి ఆయా కుటుంబాలను పరామర్శించి ఈ సాయం అందజేశారు. పార్టీ నాయకులు గోపి, సుందరం, వెంకటాచలం, అశ్వత్, నారాయణప్ప, ఆనంద్, శ్యామరాజు, మంజునాథ్ పాల్గొన్నారు.

గతంలో ఎమ్మెల్యేలు ఇలా మీ ఇంటికొచ్చేవారా?

- 'గడప గడపకు మనప్రభుత్వం'లో ఎమ్మెల్యే వెంకటేగౌడ


గొల్లపల్లె వద్ద ఎమ్మెల్యే వెంకటేగౌడ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు

పలమనేరు: 'గతంలో ఏ ఎమ్మెల్యే అయినా మీ ఇంటికొచ్చి మీ సమస్యలను తెలుసుకుని మీ మంచీ చెడ్డా చూశారా?.. మీరే ఆలోచించండి..'అని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని కొలమాసనపల్లె పంచాయతీ కల్లాడు సచివాలయ పరిధిలోని గొల్లపల్లె, గుండ్లపల్లె, శ్రీరంగరాజపురం, అయ్యంరెడ్డిపల్లె, కొత్రుమాకుపల్లెలో మంగళవారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఆయా కుటుంబాలు పొందిన పథకాల లబ్ధిని బుక్‌లెట్లతో వివరించారు. ప్రజలు తన దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన వారు మళ్లీ గ్రామాల్లోకి వచ్చేది అరుదని, వచ్చినా ఎన్నికల్లో ఓట్లకోసం వచ్చేవారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. అందుకే నిత్యం తాము ప్రజలతో మమేకమవుతున్నట్టు ఆయన చెప్పారు. తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రజలు మళ్లీ ఆశీర్వదించాలని కోరారు.

అధికారులకు సన్మానం

మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం రెండు పూర్తికావడంతో వివిధ శాఖల అధికారులను మండల నాయకులు, ప్రజాప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ రోజా, రాష్ట్ర కార్యదర్శి రంగనాథం, మండల కన్వీనర్ బాలాజీ నాయుడు, జెడ్పీటీసీ మల్లిక, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు విశ్వనాథ రెడ్డి, సచివాలయాల అధ్యక్షుడు తిరుమల, ఆస్పత్రి చైర్మన్ చెంగారెడ్డి, వైస్ ఎంపీపీ గజేంద్రన్, సర్పంచ్ గోవిందప్ప, ఎంపీటీసీ శ్రీనివాసులు, వైస్ సర్పంచ్ నరసింహారెడ్డి, నాయకులు అమరనాథ రెడ్డి, మనోజ్‌రెడ్డి, భానుప్రకాష్, గంగాధర్, ధనుంజయ, అశ్వత్థ, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు..

బైరెడ్డిపల్లె: బైరెడ్డిపల్లె సచివాలయ పరిధిలోని మర్రిమానుచేను, నాగిరెడ్డిపల్లెలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వెంకటేగౌడ నిర్వహిస్తారని జెడ్పీటీసీ ఆర్.కేశవులు తెలిపారు.

అభివృద్ధికి కేరాఫ్‌గా మారిన పల్లెలు

పలమనేరు: పల్లెలే దేశానికి పట్టుగొమ్మలని బాపూజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేసిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి దక్కిందని పలమనేరు మండలం వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా కల్లాడులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి బాలాజీనాయుడు, రంగనాథం, విశ్వనాథ రెడ్డి, చెంగారెడ్డి, మునస్వామి మాట్లాడారు. మండలంలోని పది పంచాయతీల్లో అన్ని చోట్లా రూ.10కోట్లతో ప్రజలకు అవసరమైన భవనాలను నిర్మించి, ప్రజల ముంగిటకే సేవలను సీఎం తెచ్చారన్నారు. ఎక్కడా అభివృద్ధి లేదని దుష్ప్రచారం చేసే టీడీపీ నాయకులకు ఇవేవీ కనిపించవా? అని సూటిగా ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు మనోజ్‌రెడ్డి, నరసింహారెడ్డి, గజేంద్ర, అమరనాథ రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, శీనా, మురగ, మునస్వామి పాల్గొన్నారు.

అర్హులకు నూతన పెన్షన్లు


పుంగనూరు : పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ భాస్కర్‌రెడ్డి, వెంకటరెడ్డి యాదవ్

పుంగనూరు: గ్రామీణ ప్రాంతాలలో అర్హులైన పేదలను గుర్తించి, వారికి పెన్షన్లు మంజూరు చేశామని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి అన్నారు. మండలానికి నూతనంగా మంజూరైన 204 పెన్షన్లను మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డితో కలసి ఎంపీపీ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ, మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నకు చెబుదాం కార్యక్రమాల్లో వచ్చిన వినతులను పరిశీలించి, వారికి అవసరమైన పథకాలను ఫలాలను ఇస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నారాయణ, ఏఎంసీ మాజీ చైర్మన్ నాగరాజా రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు చంద్రారెడ్డి యాదవ్, జయరామిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

సదుం మండలంలో..

సదుం: మండలంలోని జోగివారిపల్లె, ఊటుపల్లె, చెరుకువారిపల్లెలో నూతనంగా మంజూరైన పింఛన్లను ప్రజాప్రతినిధులు మంగళవారం పంపిణీ చేశారు. అర్హతే ప్రామాణికంగా పింఛన్లు పంపిణీ చేస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి దక్కిందని వారు చెప్పారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ తిమ్మారెడ్డి, సర్పంచులు అనితాకుమారి, ఐశ్వర్య, శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.


సదుం: ఊటుపల్లెలో పింఛన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్

కల్లుపల్లెలో..

గంగవరం: ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త పింఛన్లను మండలంలోని కల్లుపల్లెలో మంగళవారం ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, సచివాలయ ఉద్యోగులు, పార్టీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. వృద్ధాప్య 3, వితంతు3, వికలాంగ1, ఒంటరి మహిళ1 చొప్పున పింఛన్లు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, గోపిక్రిష్ణ, విజయ్, వెంకటరమణ, గంగాధర, పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.


గంగవరం : పింఛన్లు పంపిణీ చేస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద